నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

1

శుక్రవారం | డిసెంబర్ 22, 2023 | www.navatelangana.com

'ఆరు హత్యల కేసులో' ప్రసాద్ మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని పున ప్రసాద్ అనే వ్యక్తిని, వారి కుటుంబాన్ని మెడిద ప్రశాంత్ అనే వ్యక్తి రోజుకొకరిని.. ఒక్కోచోట హత్య చేసిన ఘటన తెలిసిందే. అయితే అందులో భాగంగా ప్రసాద్‌ను గత నెల 29న హత్యచేసి పూడ్చి వేసినట్లు ప్రశాంత్ పోలీసుల విచారణలో తెలిపాడు. కాగా.. ప్రసాద్ శవాన్ని గురువారం పోలీసులు వెలికి తీసి పంచనామా నిర్వహించారు. అనంతరం అక్కడే పూడ్చి వేశారు. ప్రసాద్ భార్య రమణిని బాసర నదిలో పడేయటంతో ఆమె శవం దొరకలేదని పోలీసులు తెలిపారు. ఈ పరిశీలనలో సిఐ సతీష్, ఎస్సై సుధీర్‌రావు, సిబ్బంది, మృతుని బంధువులున్నారు.





హత్య జరిగిన ప్రాంతంలో పోలీసులు.. (ఇన్‌సెట్లో) ప్రశాంత్ మృతదేహం

శ్రీ కాలభైరవ స్వామి హుండీ లెక్కింపు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఇసన్నపల్లి (రామారెడ్డి)లో వెలసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయ 70 రోజుల హుండీ లెక్కింపును గురువారం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎస్.సుప్రియ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామివారికి కానుకగా రూ.3,76,412 వచ్చినట్లు ఆలయ ఈవో ప్రభు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



మిల్లింగ్ రైస్ లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రైస్

నవతెలంగాణ-కామారెడ్డి

భారత ఆహార సంస్థకు కేటాయించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్యాలను ఈ నెలాఖరులోగా వందశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రైస్‌మిల్లర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరెట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రైస్ మిల్లర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయని మిల్లులను బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు తగుచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లక్ష్యాలు పూర్తి చేయని 29 రైస్‌మిల్లుల యజమానులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 50 శాతంలోపు మిల్లింగ్ లక్ష్యాలు ఉన్న యజమానులు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. రైస్‌మిల్లు యజమానులు పోటీతత్వం అలవర్చుకొని తమ లక్ష్యాలను పూర్తి చేయాలని పేర్కొన్నారు. మిల్లుల వారిగా సమీక్ష చేపట్టారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ అభిషేక్ సింగ్, సహాయ పౌరస రఫరాల అధికారి నిత్యానంద్, డిప్యూటీ తహసీల్దార్‌లు, రైస్‌మిల్ అసోసియేషన్ ప్రతినిధులు, రైస్‌మిల్లుల యజమానులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

గంజాయి తాగడానికి తిరస్కరించాడని..

తోటి విద్యార్థుల దాడి

నవతెలంగాణ-మాక్లూర్

గంజాయి తాగేందుకు తిరస్కరించాడని ఓ విద్యార్థిపై.. తోటి స్నేహితులు దాడి చేసిన ఘటన మండలంలోని కల్లెడ గ్రామంలో చోటుచేసుకుంది. కల్లెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కొందరు విద్యార్థులు బడి పనివేళలు ముగిసిన తర్వాత గ్రామ శివారుకు వెళ్లారు. అయిదు గురు స్నేహితులు గంజాయి తాగుతుండగా మరొక స్నేహితుడిని తాగాలని తీవ్రంగా ఒత్తిడి చేశారు. అతను తిరస్కరించడంతో వారందరూ కలిసి ఇష్టానుసారంగా అతడిని చితకబాదారు. చుట్టుపక్కల స్థానికులు అక్కడికి చేరుకోగానే అయిదుగురు విద్యార్థులు పారిపోయారు. దాడికి గురై స్పృహతప్పి పడిపోయిన విద్యార్థిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఓ ఆసుపత్రికి తరలించారు.





విద్యార్థులకు గంజాయి అలవాటు లేదు

కల్లెడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి గంజాయి ఆనవాళ్లు లేవని, విద్యార్థుల మధ్య దుర్గామాత నవరాత్రుల నుంచి గొడవలు ఉన్నాయని, దాని వల్లే విద్యార్థులు స్కూల్ సమయం అయిపోయిన తరువాత గొడవ పడ్డట్టు మా పరిశీలనలో తేలింది.

- ప్రధానోపాధ్యాయులు నాగరాజ్

ఎక్కపల్లి గ్రామంలో బడి బయట సర్వే

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఎక్కపల్లి గ్రామంలో బడి బయట సర్వే గురువారం నిర్వహించినట్టు పాఠ శాల ప్రధానోపాధ్యాయులు కార్తీక్ తెలిపారు. బడి బయట సర్వేలో భాగంగా ఎక్కపల్లి గ్రామంలో బడి బయట విద్యార్థిని అన్నిగారి మానుషను గుర్తించినట్టు తెలిపారు. ఈ విద్యార్థి తల్లి చనిపోవడం వల్ల సంవత్సరం నుంచి పాఠశాలకు పోకుండా ఇంటివద్దనే ఉండడంతో విద్యార్థిని ఇంటికి వెళ్లి, విద్యార్థి తండ్రికి విద్య ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన కల్పించినట్టు వివరించారు. అనంతరం లింగంపేట్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో అడ్మిషన్ చేయిస్తే చదువుతానని విద్యార్థి చెప్పినట్టు వివరించారు. ఈ సర్వేలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కార్తీక్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ పడమటి రాజు, అంగన్వాడీ టీచర్ లక్ష్మి నర్సమ్మ పాల్గొన్నారు.



సర్వే చేస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-బోధన్

ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తామనడం అభినందనీయమని పిఆర్టియూ జిల్లా గౌరవ అధ్యక్షులు ఇల్తెపు శంకర్ అన్నారు. గురువారం సాలూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇవ్వడం, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను మంజూరు చేస్తామని చెప్పడం, 317 జీవోతో పాటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అసెంబ్లీలో చెప్పడం శుభ పరిణామమని హర్షం వ్యక్తంచేశారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తాను వారికి నిరంతరం అందుబాటులో ఉంటానని హామీనిచ్చారు. అనంతరం ఆయనను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. సాలూర పిఆర్టియు మండల జనరల్ సెక్రెటరీ రవి, సాయిలు, కార్యవర్గ సభ్యులు ఎస్.లక్ష్మణ్, షేక్ నిజాముద్దీన్, సుధారాణి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుష, ప్రాథమిక సభ్యులు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదింటి పెండ్లికి పుస్తె మట్టెలు, బియ్యం అందజేత



పుస్తె, మట్టెలు వితరణ చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కామారెడ్డి

బీబీపేట్ మండల కేంద్రానికి చెందిన మ్యాదారి భాగ్యలక్ష్మి తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో వారికి ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తె మట్టలు, 50 కిలోల సన్న బియ్యం ఎస్సార్ ఫౌండేషన్ సభ్యులు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా బీబీపేట వైస్ ఎంపీపీ, ఎస్.ఆర్.ఫౌండేషన్ సభ్యులు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. భాగ్యలక్ష్మి వివాహం 21-12-2023 ఉందని, ఒక రోజు ముందుగానే జనగామ గ్రామం నుంచి ఎస్సార్ ఫౌండేషన్ మిత్ర బృందం యువతి ఇంటికి వెళ్ళి వారికి గతంలో ఇచ్చిన మాట ప్రకారం పుస్తె మట్టెలు, 50 కిలోల సన్నబియ్యం అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆకుల రాములు, పాత స్వామి, పిఎస్ఆర్, పి.శేఖర్, బి.వంశీ, బీబీపేట్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎంచుకున్న కోర్సులతోనే.. భవిష్యత్తు

- ఆర్డీవో రాజాగౌడ్

నవతెలంగాణ-బోధన్

విద్యార్థులు పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్లో వారు ఎంచుకున్న కోర్సులను బట్టి వారి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని బోధన్ ఆర్డీవో రాజాగౌడ్ అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన స్టూడెంట్ ఫెస్టివల్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలలో ఎన్నో మంచి కోర్సులు ఉన్నాయని, అలాగే విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఓవర్సీస్ స్కీములు కూడా ప్రభుత్వం అమలు చేస్తుందని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని వారి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవగాహన కల్పించడానికి స్టూడెంట్ ఫెస్టివల్ కార్యక్రమాలలో భాగంగా పలు అంశాలను ఏర్పాటు చేయడం బాగుందని నిర్వాహకులు అభినందించారు. గతంలో ఎలాంటి సౌకర్యాలు లేక పూర్వ విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడవలసి వచ్చిందని, ప్రస్తుతం విద్యార్థులకు కావలసిన సకల సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేపథ్యంలో వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఇంటర్మీడియట్లో విద్యార్థులు మ్యాచ్ కామర్స్ ఆర్ట్స్ కోర్సులను బట్టి విదేశాలలో మన దేశంలో ఎన్నో గొప్ప అవకాశాలున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేలా కృషి చేయాలన్నారు. అనంతరం ఆయన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను మున్సిపల్ చైర్మన్ తూము పద్మావతితో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూము పద్మావతి, కౌన్సిలర్ శరత్‌రెడ్డి, చందుగౌడ్, కాంగ్రెస్ నాయకులు పాషా మొహినుద్దీన్, కలీం, ప్రిన్సిపాల్ నిఖత్ కౌసర్, ఎంఈఓ నాగనాథ్, అధ్యాపకులు సలీం, జేసీ హైస్కూల్ హెచ్ఎం బాలచంద్రం తదితరులు పాల్గొన్నారు.



స్టూడెంట్ ఫెస్టివల్ కార్యక్రమాలను తిలకిస్తున్న ఆర్డీవో రాజగౌడ్

కొత్త వేరియంట్‌తో

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- డిఎంఅండ్‌హెచ్ఓ లక్ష్మణ్ సింగ్

నవతెలంగాణ-కామారెడ్డి

ఇటీవల కరోనా కొత్త వేరియంట్ కేసులు దేశంలో నమోదవుతున్న వేల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి లక్ష్మణ్ సింగ్ గురువారం ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కరోనా తాత్కాలికమైన జలుబు లాంటిదని, తగిన జాగ్రత్తలు, వైద్య సలహాలు, సూచనలు పాటిస్తే తరిమికొట్టవచ్చని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ కూడా కరోనాను ఎదుర్కొనుటకు, కట్టడి చేయుటకు సిద్ధంగా ఉన్నదని, అందరం కలిసికట్టుగా పోరాడి కరోనాను జయిద్దామని వివరించారు. కాగా ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరిస్తూ, భౌతికదూరం పాటించాలని, తరచూ చేతులను శానిటైజ్ చేసుకోవాలని, సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని పేర్కొన్నారు. అత్యవసరమైతే తప్ప బయట తిరగవద్దని, తప్పని పరిస్థితులలో వెళితే తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పెండ్లిళ్లకు, విందులు, వినోదాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతిరోజూ గోరువెచ్చని నీరు తాగాలని, బలమైన పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. జలుబు, జ్వరం లాంటివి వచ్చి తగ్గని యెడల వెంటనే డాక్టరును సంప్రదించాలన్నారు. పాజిటివ్ వస్తే బయపడవలసిన పనిలేదని, ధైర్యంగా కుటుంబం సభ్యులను కలవకుండా ప్రత్యేక గదిలో ఉండాలని, లేదా ప్రభుత్వ కరోనా కేర్ సెంటర్‌లో చేరి వైద్యుల సూచనల మేరకు వారు ఇచ్చిన మందులు క్రమం తప్పకుండా వాడాలని డాక్టర్ లక్ష్మణ్ సింగ్ తెలిపారు.



లయన్స్ క్లబ్ సేవలు ఉన్నతమైనవి

- లయన్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ బ్రియాన్ ఈ షీహాన్

నవతెలంగాణ-బోధన్

లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఎంతో ఉన్నతమైనవని, అద్భుతమైనవని లయన్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ బ్రియాన్ అన్నారు. గురువారం ఎడపల్లి మండల సమీపంలోని రూ.3కోట్లతో నూతనంగా నిర్మించిన లయన్స్ క్లబ్స్ హెూమ్ ఫర్ ఏజ్డ్ భవనాన్ని, బోధన్ పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రి భవనంలో కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన ఆడిటోరియం, ఆపరేషన్ థియేటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గత 21 సంవత్సరాల నుంచి లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ ట్రస్ట్ ద్వారా ఏకధాటిగా బీదవారికి కంటి ఆపరేషన్లు నిర్వహిస్తూ వారికి ఆసుపత్రిలోనే ఉచిత వసతి, ఉచిత భోజనాన్ని కల్పిస్తూ ఉచితంగా ఎన్నో ఆపరేషన్లు చేసి ఎంతోమందికి ఆదుకోవడం అభినందనీయమని అన్నారు. అలాగే ప్రతిరోజు వ్యాన్ ద్వారా బస్టాండ్ సమీపంలో దాదాపు 150 నుంచి 200ల మందికి రోజు ఉచితంగా భోజనాలు పంపిణీ చేయడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు.

కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కార్య దర్శి విజయ్‌కుమార్ రాజు, జిల్లా గవర్నర్ వేమూరి లక్ష్మి, లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకుడు, మాజీ లయన్స్ గవర్నర్ పోలవరపు బసవేశ్వ రరావు, మాజీ గవర్నర్ డి.పెంటయ్య, లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ టి.నరసింహారెడ్డి, కోశాధికారి ప్రకాష్ గుప్త, కోశాధికారి శశిభూషణ్, జిల్లా రెండవ గవర్నర్ లయన్ అమర్నాథ్ రావు, జిల్లా జిఎల్‌టి కోఆర్డినేటర్ ఎమ్.నాగరాజు, లయన్స్ బోధన్ ట్రస్ట్ సభ్యులు, ఇందూర్ విద్యాసంస్థల అధినేత కోడాలి కిషోర్, వై.శ్రీనివాస్, ప్రతాప్ గుప్తా, ఉమేష్ షిండే, విజయకుమార్, లయన్స్ సీనియర్ సభ్యులు కే సూర్యనారాయణ, రీజియన్ చైర్మన్లు కొయ్యాడ శ్రీనివాస్ గౌడ్, శివనాగేశ్వర్‌రావు, బోధన్‌లో ఉన్న రెండు రీజియన్‌లో ఉన్న లయన్స్ క్లబ్స్ ప్రతినిధులు, మిగతా ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

సాంఘిక బహిష్కరణ చేసిన వారికి జ్యుడిషియల్ రిమాండ్

- ఏసీపీ జగదీష్ చందర్

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

మండలంలోని అమీనాపూర్ గ్రామంలో 35 ఎస్సీ మాల కుటుంబాలను సాంఘిక బహిష్కరణ చేసిన గ్రామ వీడిసి మరికొందరిని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఏసిపి జగదీష్ చందర్ గురువారం తెలిపారు. ఈ నెల 16న తేదీ వీడీసీ సభ్యులు, ఇంకా కొందరు వ్యక్తులు 24 మందిపై కేసు నమోదు చేయబడింది. మిగిలిన వారు పరారీలో ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ.. విడీసీలు చట్టానికి వ్యతిరేకంగా ఏర్పడినవని, జరిమానాలు విధించడం బహిష్కరణలు చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. ఇలాంటి చట్టవ్యతిరేకమైన చర్యలు ఎవరు చేసినా వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేసిన కానిస్టేబుల్

నవతెలంగాణ-రామారెడ్డి

నిజా యితీగా ఉంటూ, పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ, దొరికిన సెల్‌ఫోన్ బాధితుడికి అందజేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచాడు. స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ కానిస్టేబుల్ చందు రామారెడ్డిలో విధి నిర్వహణలో, రోడ్డుపై సెల్‌ఫోన్ దొరకడంతో సెల్‌ఫోన్ తీసుకొని ఎంక్వయిరీ చేసి, రామారెడ్డికి చెందిన నామాల విజయ్ కుమార్‌కు చెందిందిగా గుర్తించారు. ఆయనను పోలీస్ స్టేషన్‌కు పిలిచి సెల్‌ఫోన్‌ను అందజేశారు. ఎస్ఐ సుధాకర్‌తో పాటు, ఏఎస్ఐ రవీందర్, తోటి సిబ్బంది చందును అభినందించారు.



ఇసుక టిప్పర్ స్వాధీనం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీల గ్రామ శివారులో కొప్పర్గ నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్‌ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

ననవతెలంగాణ-కామారెడ్డి

రాజ్యసభ సభాపతి, ఉపరాష్ట్రపతి శ్రీ జగత్ ధన్కర్‌ను అనుకరిస్తూ టిఎమ్‌సి ఎంపి కళ్యాణ్ బెనర్జీ అవహేళన చేయటం, దాన్ని రాహుల్ గాంధీ వీడియో తీయటాన్ని నిరసిస్తూ బీబీపేట్ మండల కేంద్రంలో బిజెపి నాయకులు గురువారం రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు.

కొడుకును హత్య చేసి తండ్రి ఆత్మహత్య

నవతెలంగాణ-గాంధారి

కొడుకును హత్య చేసి.. తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మండలంలోని పెద్ద గుజ్జుల్ తాండలో చోటుచేసుకుంది. పోలీసులు, తండావాసులు తెలిపిన సమాచారం ప్రకారం.. గాంధారి మండలంలోని పెద్దగుజ్జుల్ తండాలో బుధవారం రాత్రి సుమారు 11:15 సమయంలో తండ్రి కొడుకుల మధ్య జరిగిన చిన్నపాటి గొడవలో ఆవేశంలో తండ్రి వసంతరావు (48) కొడుకు సురేష్‌ను (27)చాకుతో గుండెలో పొడిచాడు. చికిత్స నిమిత్తం సురేష్‌ను గాంధారికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. అనంతరం తండ్రి వసంతరావు క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా బాదవత్ సురేష్ హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. బాదవత్ సరస్వతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



సురేష్ మృతదేహం

మదన్ మోహన్‌రావుకు మంత్రి పదవి ఇవ్వాలి

- కాంగ్రెస్ మండల నాయకుల విన్నపం

నవతెలంగాణ-లింగంపేట్

ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు మొట్టమొదటిసారి అసెంబ్లీలో అడుగుపెట్టి ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారని, మదన్ మోహన్‌రావుకు కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ మండల నాయకుల విన్నవించారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు అత్యధిక మెజార్టీతో గెలుపొంది ప్రజల పక్షాన నిలిచారని తెలిపారు. మొదటిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టి గత ప్రభుత్వం నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేయలేదని, గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా నియోజకవర్గం కుంటుపడిందని, అసెంబ్లీలో మిషన్ భగీరథ ఉద్యోగులకు జీతాలపై, గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలను ఎండగట్టారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రజల పక్షాన నిలబడి ప్రజల్లో ఉంటున్న మదన్ మోహన్ రావుకు మంత్రి పదవి ఇవ్వాలని, మదన్ మోహన్‌కు మంత్రి పదవి ఇస్తే ఎల్లారెడ్డితో పాటు కామారెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ బుర్ర నారాగౌడ్, ఉప సర్పంచ్ కౌడ రవి, వార్డ్ సభ్యులు గులాం, కాంగ్రెస్ మండల నాయకులు సాయిరాం యాదవ్, భైరయ్య, జక్కాన్ని, రవికుమార్ గుప్తా, ప్రసాద్‌గౌడ్, షాదుల్లా, సుప్పాల రాజు, కిరణ్, నగేష్, కుద్దూస్, రియాజ్, కుమ్మరి సాయిలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

బదిలీపై వెళ్లిన ఎల్‌ఎఫ్ఎల్ హెడ్మాస్టర్‌కు సన్మానం

నవతెలంగాణ-వేల్పూర్ (ఆర్మూర్)

మండలంలోని వాడి ప్రాథమిక పాఠశాల నుండి ఆర్మూర్ మండలానికి బదిలీపై వెళ్లిన ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం చెన్నయ్యకు వాడి పాఠశాల తరఫున గురువారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన చెన్నయ్య మాట్లాడుతూ.. వాడి పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాషిద్, వేల్పూర్ మండల పీఆర్టీయు అధ్యక్షుడు అంకం నరేష్, ఎస్ఎంసి చైర్మన్ మల్లయ్య, ఉపాధ్యాయులు ఓంకార్ రతన్ లింబగిరి స్వామి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సువర్ణ అవకాశం



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఆంగ్ల అంతాలజీలో పద్యాలు, కథలు ప్రచురిస్తామని, విద్యార్థుల సృజనాత్మకతను ఆంగ్ల నైపుణ్యం పెంపొందించడానికి పద్యాలు, చిన్న కథలు రాయడం ఎంతో దోహద పడుతుందని, ఈ ఉద్దేశ్యంతోనే ఆంగ్ల అంతాలజీని ముద్రించనున్నామని ఆంగ్ల ఉపాధ్యాయుడు, పోయిట్ చంద్రశేఖర్ పెందోటి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల పాఠశాల విద్యార్థులు, ఇంటర్ విద్యార్థులు, డిగ్రీ పీజీ విద్యార్థులు అర్హులని, ఆంగ్ల పద్యం కనీసం నాలుగు స్టాంజాలు ఉండాలని పేర్కొన్నారు. అలాగే చిన్న కథ రాసి టెక్స్ రూపంలో వాట్సప్‌కు పేరు, పద్యం,కథ పేరు, తరగతి, పాఠశాల,కలశాల పేరు, చిరునామాను పంపాలని, మీరు రాసిన పద్యాలు, కథలు డిసెంబర్ 31, 2023లోపు పంపాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9550469917 వాట్సాప్ నెంబరుకు సంప్రదించాలని తెలిపారు.

సీఎంసీ కళాశాలలో..

కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూమ్‌లు పరిశీలన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం డిచ్‌పల్లిలోని సీఎంసీ మెడికల్ కళాశాలను పరిశీలించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓట్ల లెక్కింపు, ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ వంటి వాటికి ఈ కళాశాలలో అనువుగా ఉన్న గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ అసెంబ్లీ సెగ్మెంట్లతో పాటు, కోరుట్ల, జగిత్యాల శాసనసభ సెగ్మెంట్లు నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉండడంతో ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తోంది. మొత్తం ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో జరిగే పోలింగ్‌కు సంబంధించిన ఓట్ల లెక్కింపు నిర్వహించాల్సి ఉన్నందున అందుకు అనుగుణంగా కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూమ్ లు, రవాణా, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతాపరమైన అంశాలను అదనపు కలెక్టర్లు



సీఎంసీ కళాశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

చిత్రామిశ్రా, పి.యాదిరెడ్డి, అదనపు డీసీపీ ఎస్.జయరాంలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఇదివరకు 2019 పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ సైతం సీఎంసీ కళాశాలలోనే నిర్వహించిన విషయం విదితమే. ఆ సమయంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగిన తీరుతెన్నుల గురించి కలెక్టర్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీఎంసీకి భవన సముదాయానికి సంబంధించిన బ్లూ ప్రింట్ మ్యాప్ ను పరిశీలించి ప్రస్తుతం కౌంటింగ్ నిర్వహణకు ఏమేరకు అనువైన పరిస్థితులు ఉన్నాయన్నది పరిశీలించారు. ఈ భవన సముదాయం వినియోగంలో లేని కారణంగా అక్కడక్కడా నిర్వహణాపరమైన లోపాలు ఉండడాన్ని గమనించిన కలెక్టర్, అవసరమైన చోట మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా కౌంటింగ్ ప్రక్రియ సాఫీగా నిర్వహించేందుకు సీఎంసీ భవన సముదాయం అన్నివిధాలా అనుకూలంగా ఉంటుందా.. లేదా అన్నది మరింత సమగ్రంగా పరిశీలన జరపాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ వినోద్ కుమార్, జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్, మెప్మా పీ.డీ రాజేందర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు వేణు, పవన్, కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గ కేంద్రాల అధికారులు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న సిడిపిఓ భార్గవి

ఆడ పిల్లలను పుట్టనిద్దాం... బతకనిద్దాం..

- సిడిపిఓ భార్గవి
- భేటీ బచావో.. భేటీ పడావో కార్యక్రమం

నవతెలంగాణ-ఆర్మూర్

ఆడ పిల్లలను పుట్టనిద్దాం.. బ్రతకనిద్దాం.. చదవనిద్దాం లింగ వివక్షతను రూపుమాపాలని సీడీపిఓ భార్గవి అన్నారు. పట్టణంలోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్స్ మహిళా సమాఖ్యలకు గురువారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భంలో ఉంది ఆడపిల్ల అని తెలిసి అబార్షన్ చేయిస్తున్నారని, లింగ నిష్పత్తి, ఆడపిల్లల శాతం తక్కువగా ఉందని, వివిధ ప్రభుత్వ పథకాలు ఆడపిల్లలకు సంబంధించినవి, వారికి భరోసానిచ్చే సుకన్య సమృద్ధి యోజన 10 సంవత్సరాలలోపు ఆడ పిల్లలకు తప్పకుండా చేయించాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే ఆడపిల్లలకు పెళ్లి చేయాలని తెలిపారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం, బాలరక్ష భవన్, పోషణ్ వారు హాజరై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ జ్యోతి, సూపర్వైజర్లు శ్రీదేవి, అనురాధ, పాల్గొన్నారు.

పిప్రీ అంగన్వాడి కేంద్రంలో...

మండలంలోని పిప్రి గ్రామ అంగన్వాడి సెంటర్లో గురువారం ఏడు సంవత్సరాల లోపు పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించినట్టు సూపర్వైజర్ వెంకట రమణమ్మ తెలిపారు. కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు ,అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

భారతి నృత్యానికేతన్ చిన్నారుల ప్రతిభ



నాట్యాంజలిలో పాల్గొన్న భారతి నృత్యానికేతన్ చిన్నారులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని భారతి నృత్యానికేతన్ చిన్నారులు అత్యున్నత ప్రతిభ కనబరిచి మేమెంటోస్, ప్రశంసలను అందుకున్నట్లు నాట్య గురువు సరోజ సుధీర్ ప్రియదర్శిని గురువారం తెలిపారు. తమిళనాడు లోని చిదంబరం ఆరుద్ర నాట్యాంజలి 2023 మహోత్సవంలో భాగంగా ఇటీవల 108మంది విద్యార్థులతో ఒకేసారి బృంద నాట్యంను ప్రదర్శించగా, భారతి నృత్యానికేతన్ చిన్నారులు పది మంది అద్భుత ప్రతిభ కనపరిచారన్నారు. ఎనిమిది సంవ త్సరాల నుండి చిన్నారులు ప్రదర్శనలు చేయడం అభినం దనీయమని అన్నారు. గతంలో బాసర తదితర చోట్ల ప్రదర్శనలు ఇచ్చి ప్రశంసలు పొందినట్టు నాట్య గురువు తెలిపారు. చైత్ర, ఆద్య, శ్రీ నిధి, సాయి హాసిని, సహస్ర, సనిక, నయోనిక, నక్షత్ర ప్రతిభ కనబరిచినట్టు చెప్పారు.

క్రీడాకారులకు ఆదర్శప్రాయుడు.. పిచ్చయ్య

- జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు మానస గణేష్



పిచ్చయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న గణేష్

నవతెలంగాణ-ఆర్మూర్

క్రీడాకారులకు ఆదర్శప్రాయుడు పిచ్చయ్య అని జిల్లా బాల్ బ్యాట్మెంటన్ సంఘం అధ్యక్షులు మానస గణేష్ అన్నారు. బాల్ బ్యాడ్మింటన్ పితా మహుడు అర్జున అవార్డు గ్రహీత జమ్మలమడుగు పిచ్చయ్య 105వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు మానస గణేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పిచ్చయ్య ఫొటోకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిచ్చయ్యను ఆదర్శంగా తీసుకొని బాల్ బ్యాడ్మింటన్ ఆటలో నిష్ణాతులు కావాలని అన్నారు. క్రీడలవల్ల శారీరక ధారుడ్యం మానసిక ఉల్లాసంతోపాటు ఉన్నత విద్యలో ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉంటాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ భువనేశ్వరి, వైస్ ప్రిన్సిపల్ సుజాత, స్పందన, జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ట్రెజరర్ భూపతి రాజేశ్వర్, పిడి స్వప్న, పిఈటి భాగ్య, బోధన్ రెసిడెన్షియల్ పీఈటి గీత, సీనియర్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారుడు కార్తీక్, సీనియర్ ఉమెన్ బాల్ బ్యాట్మెంటన్ టీం సభ్యులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు విజయ్ విద్యార్థులు



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో 2023-24 రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ గ్రౌండ్లో ఈ నెల 17-12-2023 నుండి 19-12-2023 వరకు నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో విజయ్ హైస్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న సిహెచ్. హరిణియాదవ్, ఎనిమిదవ తరగతి చదువుతున్న సిహెచ్. జాహ్నవియాదవ్, మధుశ్రీ అండర్ - 14 విభాగంలో పాల్గొన్నారు. ఈ ముగ్గురు బాలికల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజయ్ హైస్కూల్ వ్యవస్థాపకులు డా. అమృతలత జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన బాలికలను ప్రత్యేకంగా అభినందించారు.

జిల్లాలో ఎరువులు సరిపోయేంత నిల్వలు ఉన్నాయి

- ఎరువుల కొరత రాకుండా చూడాలి
- అధికారులకు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సూచన



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాలో ఎరువుల కొరత రాకుండా సహకార సంఘాల వద్ద రైతులకు కావాల్సినంత ఎరువులు నిల్వలు ఉండే విధంగా సొసైటీ కార్యదర్శులకు కఠినమైన సూచనలు ఇవ్వాలని, ఎరువుల నిల్వల విషయంలో గాని, రైతులకు ఎరువులను అందించే విషయంలో గాని ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు సుదర్శన్ రెడ్డి సూచించారు. ఈమేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత ఏర్పడ్డ దానికి సహకార సంఘాల కార్యదర్శులు, జిల్లా అధికారు లు బాధ్యత వహించాల్సి ఉంటుందని, కావున అధికా రులు ఎరువుల కొరత రాకుం డా చూడాలని సూచించారు. రైతులు తమకు అవసరం ఉన్నంత ఎరువులను తమవద్ద నిల్వ చేసుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు, సహకార సంఘాల కార్యదర్శులు ఎరువుల కొరత రాకుండా, రాబోయే 15 రోజులు రైతులకు కావా ల్సినంత ఎరువులు నిల్వలు ఉండే విధంగా అధికారులు చూసుకోవాలని సుదర్శన్ రెడ్డి సూచించారు.

జీరో అకౌంట్లను సద్వినియోగం చేసుకోవాలి

- మేనేజర్ రాంచందర్
- బ్యాంకు లావాదేవీలపై అవగాహన



మాట్లాడుతున్న మేనేజర్ రాంచందర్

నవతెలంగాణ-ముప్కాల్

తెలంగాణ గ్రామీణ బ్యాంకు ముప్కాల్ శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని 'కృష్ణ వేణి ఉన్నత పాఠశాలలో' విద్యార్థులకు బ్యాంకు లావాదేవీలు, కిడ్డి బ్యాంకు ఉపయోగం గురించి బ్యాంకు మేనేజర్ కె.ఎల్ రాంచందర్ కుమార్ అవగాహన కల్పించారు. డబ్బు పొదుపుకోసం విద్యార్థులు కిడ్డి బ్యాంకు ఖాతాలు తెరవాలని సూచించారు. విద్యార్థుల పైచదువుల కోసం బ్యాంకు ద్వారా జీరో ఖాతాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జీరో అకౌంట్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోట ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్ చవాన్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు సిబ్బంది, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సవరించాలి

- ధర్మసమాజ్ పార్టీ వినతి



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-బాల్కొండ

డిసెంబర్ 9న తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించారని, దాన్ని సవరించాలని ధర్మసమాజ్ పార్టీ (డీఎస్‌పీ)నాయకులు అన్నారు. ఈ ఉచిత ప్రయాణంలో చాలా అనర్థాలు, నష్టాలు ఉన్నాయని, అందుకని హేతుబద్ధంగా ఈ ఉచిత ప్రయాణాన్ని సవరించాల్సిన అవసరముందని అన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళ ఉచిత ప్రయాణాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు మాత్రమే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. నెలకు లక్ష రూపాయలు సంపాదించే మహిళా ఉద్యోగస్తులకు ఉచిత ప్రయాణాన్ని వర్తింప చేయకూడదని తెలిపారు. ఈ ఉచిత ప్రయాణం ప్రభావం ఆటో కార్మికులపై పడుతుందని, తద్వారా ఆటో కార్మికులు తీవ్ర నష్టానికి గురవుతున్నారని అన్నారు. ఈ నష్టాన్ని భరించడానికి ఆటో నడిపే కార్మికుడికి నెలకు 3వేల చొప్పున ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల రెవెన్యూ డిపార్ట్‌మెంట్ సీనియర్ అసిస్టెంట్ రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బాల్కొండ మండల కన్వీనర్ నిశాంత్ మహారాజ్, మండల నాయకులు ఆత్మ గౌరవ్, క్రాంతి కిరణ్, నితీష్, తరుణ్, కార్తీక్ పాల్గొన్నారు.


పార్కులను పరిశీలించిన నగర మేయర్



నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని ఆరో డివిజన్ అమరవీరుల పార్క్, న్యూ ఎన్జీవోస్ కాలనీలో ఏర్పాటు చేస్తున్న పంచతత్వ పార్కులను, 22వ డివిజన్ లోని బస్వా గార్డెన్ వెనకాలగల పార్కులను మేయర్ దండు నీతూ కిరణ్ మున్సిపల్ సిబ్బందితో కలిసి గురువారం పర్యవేక్షించారు. పార్కుస్థలాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కుల్లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లను పరిశీలించి ఉపయోగంలో లేని పరికరాలను త్వరితగతిన మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ మాట్లాడుతూ.. ప్రజలకు ఉల్లాసం ఉండటానికి ప్రతి ఒక డివిజన్ లో ఒక పార్క్ ఉండే విధంగా ప్రణాళికలు రచించి ఏర్పాటు చేశామని, అందులో పిల్లలు ఆడుకుండేందుకు వీలుగా ఆట వస్తువులను అందుబాటులో ఉంచామని అన్నారు స్థానికంగా ఉన్న ప్రజలు పార్కులను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో స్థానిక కార్పొరేటర్ ఉమారాణి శ్రీనివాస్, మున్సిపల్ ఇంజినీర్ సల్మాన్ ఖాన్, సానిటరీ ఇన్స్పెక్టర్ నటరాజ్ గౌడ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గుప్పెడు బియ్యం అందజేత




గుప్పెడు బియ్యం అందజేస్తున్న మహిళలు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని సిద్ధి వినాయక ఆర్పి గంగామణి ఆధ్వర్యంలోగుప్పెడు బియ్యంలో భాగంగా మామిడిపల్లికి చెందిన ఇర్ఫాన్ అనే యువకుడు బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడని తెలుసుకొని వారి కుటుంబానికి 80 కేజీల బియ్యాన్ని గురువారం అందజేశారు. తోచిన ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పల్లవి, పద్మ, శిరీష, వాణి, జమున తదితరులు పాల్గొన్నారు. ఇలాగే గుప్పెడు బియ్యంలో భాగంగా ప్రతి నెల నిరుపేదలను గుర్తించి వారికి మాకు తోచిన విధంగా సహాయం చేయడం జరుగుతుందని తెడుతెలిపారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహాయం అందించిన మరింత ఎక్కువ మందిని గుర్తించి వారికి మా వంతు సహాయం చేస్తామని అన్నారు.

ఏరియా ఆసుపత్రిలో ముందస్తు ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న డాక్టర్ నాగరాజు

నవతెలంగాణ-ఆర్మూర్

దేశ వ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో కరోనా కేసులకు సంబంధించి వైద్య సేవలు అందించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసినట్టు ఆసుపత్రి ముఖ్య పర్యవేక్షకులు డాక్టర్ నాగరాజు గురువారం తెలిపారు. ఆక్సిజన్ సహిత పడకలు, ఐసోలేషన్ వార్డులు ఇంకా మందులు ఏర్పాటు చేశామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఎమ్ఓ డా. ప్రవీణ్, డా. అమృతరామ్ రెడ్డి, డా. సుమంత్, డా. శ్రీకాంత్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ పరిస్థితిలోనైని అత్యవసర సేవలు అందించేందుకు తాము తమ సిబ్బంది అందరూ సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

12న పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయండి

- ఏఐఎస్ఎఫ్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నూతన జాతీయ (ఎన్ఈపీ-2020) విద్యా విధానాన్ని రద్దు చేయాలని,

విద్య కాషాయీకరణకు తెగపడుతున్న బీజేపికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని తెలంగాణ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం భానోత్ అన్నారు. నిజామాబాద్ రైల్వే స్టేషన్ దగ్గర వద్దగల జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై, జనవరి 12న పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యావిధానం-(ఎన్ఈపీ2020) పూర్తిగా విద్యా విధానాన్ని నిర్వీర్యం చేసే విధంగా, విద్య కాషాయికరణ చేసే విధంగా ఉందని, తెలంగాణ విభజన హామీ చట్టం ప్రకారం తెలంగాణకి విద్యాసంస్థలను కేటాయించకుండా బీజేపీ ప్రభుత్వం కక్ష్య పూరితంగా వ్యవహరిస్తుందని అన్నారు. నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ మరియు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జనవరి 12న చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయాలని ఆయన కోరారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, జిల్లా గర్ల్స్ కన్వీనర్ అంకిత, నగర సహాయ కార్యదర్శి నివిన్, ఆర్మూర్ మండల కార్యదర్శి చోటు, నాయకులు శివాజీ, నిశిత, రజిత్, వంశి పాల్గొన్నారు.

కంప్యూటర్ బహుకరణ

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని కేజీబీవీ స్కూల్‌లో గురువారం ముప్కాల్‌కు చెందిన రిటైర్డ్ టీచర్ అంజయ్య కంప్యూటర్ బహుకరణ చేశారు. కంప్యూటర్ దాత అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఆశీస్సులు అందిస్తూ కంప్యూటర్ విద్యను నేర్చుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు గ్రామానికి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని అన్నారు. ప్రయోజకులు అయిన తర్వాత విద్యకు తోడ్పాటు అందించాలని, విద్యా దానమే మహాదానమని పిల్లలకు పలు సూచనలు చేశారు. అనంతరం కబడ్డీ గంగాధర్ మాట్లాడుతూ జాతీయ క్రీడాకారులకు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని, ఈ పాఠశాలలో పేద విద్యార్థులు చదవటానికి ఏదైనా ఆటంకం ఏర్పడినట్లయితే ఆర్థిక సాయం అందిస్తానని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రత్యేక అధికారిని భవాని మాట్లాడుతూ విద్యార్థులకు కంప్యూటర్ బహుకరించిన దాత అంజయ్య పాఠశాల పట్ల వారి అభిమానం ఇలాగే ఉండాలని, పిల్లలకు మంచి విద్యను అందించి ఉన్నత స్థానానికి పంపించటానికి విద్యాబోధన అందిస్తామని తెలిపారు. కంప్యూటర్ బహుకరించినందుకు అంజయ్యకు పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు.



కంప్యూటర్‌ను అందజేస్తున్న రిటైర్డ్ టీచర్ అంజయ్య

రేపు వెంకటేశ్వర ఆలయంలో ముక్కోటి ఏకాదశి కార్యక్రమం



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెద్ద బజార్ జండా గల్లి లక్ష్మి వెంకటేశ్వర దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పురోహితులు నేరెళ్ల శ్రీనివాస చారి గురువారం తెలిపారు. ఉత్తర ద్వారా దర్శనంతో పాటు ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు సైతం నిర్వహిస్తున్నట్టు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని తెలిపారు.

సుబ్రహ్మణ్య స్వామి విగ్రహ ప్రతిష్టాపన



నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని సుర్బిర్యాల్ గ్రామంలోని శ్రీమద్విరట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో సుబ్రమణ్యస్వామి విగ్రహాన్ని వేద పండితుల మంత్రోచ్చరణలమధ్య గురువారం అట్టహాసంగా ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అడవి జంతువులతో సావాసం



నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వసతిగృహానికి ప్రహరీ గోడ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వసతిగృహం గ్రామానికి బయట ఉండడం.. పక్కనే అడవి ఉండడం వలన రాత్రి సమయంలో అడవి పందులు, పాములు వరండాలోకి వస్తున్నాయని, రాత్రి సమయంలో మలవిసర్జనకు వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నామని విద్యార్థులు చెబుతున్నారు. రాత్రి సమయంలో అడవి పందులన్నీ హాస్టల్లోకి వచ్చి ఉంటున్నాయని తెలిపారు. రాత్రి సమయంలో ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని ఉండాల్సిన పరిస్థితి ఉందని వాళ్లు అన్నారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి వసతి గృహం చుట్టూ ప్రహరీని నిర్మించాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పెరటి కోళ్ల పెంపకంపై రైతులకు శిక్షణ

నవతెలంగాణ-లింగంపేట్



కోళ్ల పెంపకంపై రైతులకు అవగాహన

రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా పెరటికోళ్ల పెంపకం చేస్తున్న రైతులకు రాజేంద్రనగర్ పౌల్ట్రీ స్టేషన్‌లో పెరటి కోళ్ల పెంపకంపై లింగంపేట్ రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యంగా కోళ్ల పెంపకంపైన ఉపయోగం, సమయానికి వ్యాధి నిరోధక టీకాలు, కోళ్లలో వచ్చే వైరస్ నివారణకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద, పెద్దకొడపగల్, పిట్లం, లింగంపేట్, ఎల్లారెడ్డి మండలాల నుంచి రైతులు అలాగే, హైదరాబాద్, రాజేంద్రనగర్ పౌల్ట్రీ స్టేషన్ నుంచి ఈసీ రవీందర్‌రెడ్డి, డాక్టర్ సాయిరెడ్డి, డాక్టర్ భాస్వరాజ్, డాక్టర్ భారడే, రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం ఫెసిలిటేటర్లు ముకుందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధన చేపట్టాలి

- జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన చేపట్టాలని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని ఇసన్నపల్లి మండల పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ, విద్యార్థులకు శత్రుముఖ ప్రక్రియలతో పాటు, చదవడం రాయడం తప్పకుండా వచ్చేలా బోధన ఉండాలని సూచించారు.

పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం, అల్పాహారంపై ఆరా తీశారు. అల్పాహారం వారం రోజులకే బంద్ అయిందని తెలిపారని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలకిషన్, పోసానిపేట్ సర్పంచ్ మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ నాయకుల నిరసన

నవతెలంగాణ-కామారెడ్డి

బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాజ్యసభ సభాపతి, ఉపరాష్ట్రపతి జగత్ ధన్కర్‌ని అనుకరిస్తు టీఎంసీ, ఎంపీ కళ్యాణ్ బెనర్జీ అవహేళన చేయటం, దాన్ని రాహుల్ గాంధీ వీడియో తీయటం, ఈ చర్యలను నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్, బిఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టరు. ఈ సందర్భంగా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. గత 4రోజులుగా పార్లమెంటు ఉభయ సభలలో సమావేశాలు సక్రమంగా నిర్వహించకుండా అడ్డుకుంటున్న ప్రతిపక్ష ఎంపీలపై సస్పెన్షన్ అనంతరం ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులు మాక్ పార్లమెంట్ నిర్వహించి ఆ కార్యక్రమంలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు కళ్యాణ్ బెనర్జీ ఉపరాష్ట్రపతిని అనుకరిస్తూ హేళన చేయటం, ఈ తతంగమంతా కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ వీడియో తీయటం ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయటమేనని అన్నారు. వెంటనే రాహుల్‌గాంధీ, ప్రతిపక్ష ఎంపీలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మూడు రాష్ట్రాల్లో ఓటమి అనంతరం కూడా కాంగ్రెస్ పార్టీ ఇంకా ప్రజా తీర్పుని అర్థం చేసుకోక పోతే ప్రజా తిరస్కారం తప్పదని అన్నారు.



లైసెన్స్‌లు రెండు.. వైన్స్ ఒక్కటే..

నవతెలంగాణ-జుక్కల్

మండల కేంద్రానికి రెండు వైన్స్ దుకాణాలకుగానూ ప్రభుత్వం రెండింటికీ అనుమతి ఇచ్చారని, డిసెంబర్ 1వ తేదీన హంగు ఆర్భాటాలతో మద్యందుకాణాలకు పూజలు నిర్వహించి అమ్మకాలు నిర్వహించారు. సిట్టింగ్‌లకు పర్మిట్ స్థలం కేటాయించకపోవడంతో మద్యం ప్రియులు బహిరంగ ప్రదేశంలో ఎక్కడ పడితే అక్కడ మద్యం సేవించి బాటిళ్లను పడేస్తున్నారు. అయితే రెండు మద్యం దుకాణాలలో అమ్మకాలు చేపట్టకుండా సిండికేట్ ఏర్పడి ఒకే దుకాణంలో అమ్మకాలు చేపట్టడంతో ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆగ్రహంగా ఉన్నారు. మద్యం దుకాణ నిర్వాహకులు ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారని మండల వాసులు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు ఇవేవీ పట్టించుకోవడం లేదు. ఈ విషయాన్ని ఎక్సైజ్ సిఐ సత్యనారాయణకు ఫోన్ ద్వారా మాట్లాడేందుకు ప్రయత్నించగా.. అందుబాటులోకి రాలేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సంబంధిత మద్యం దుకాణాల నిర్వాహకులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

కార్మికుల హక్కులు కాలరాస్తున్న పత్తి మిల్లర్లు

- ఏఐటీయూసీ నాయకులు

నవతెలంగాణ-మద్నూర్



మాట్లాడుతున్న నాయకులు

మద్నూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో అత్యధికంగా పత్తి మిల్లులు ఉన్నాయని, వీటిలో పనిచేసే కార్మికులకు కూలి రేట్లు పెంచడంలో పత్తి మిల్లర్లు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని పత్తి మిల్లుల కార్మిక సంఘం ఏఐటీయూసీ అధ్యక్షులు ఆవార్వార్ నాగేష్, గౌరవ అధ్యక్షులు పైడాకుల వార్ నాగనాథ్ తెలిపారు. గురువారం మద్నూర్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. పత్తిమిల్లు కార్మికుల కూలీ రేట్ల పెంపు కోసం ఏఐటీయూసీ కార్మిక సంఘం సిద్ధమవుతున్నట్టు వారు పేర్కొన్నారు. పత్తి మిల్లు కార్మికులకు పరిశ్రమల శాఖ చట్టాలు అమలు కావడం లేదని, గడిచిన నాలుగు సంవత్సరాల కాలంగా కూలీలకు అమలు చేయవలసిన న్యాయమైన డిమాండ్లను పత్తిమిల్లు యజమానులు కాలరాస్తున్నారని ఆరోపించారు. కార్మికులకు ప్రావిడెంట్ అమలు చేయడం లేదని, కార్మిక చట్టం ప్రకారం కూలి రేట్లు అందడం లేదని తెలిపారు. దుమ్ము, ధూళి వ్యవస్థలో పనిచేసే కార్మికులకు పరిశ్రమల శాఖ కార్మికుల శాఖ చేపట్టవలసిన చర్యలు ఏమాత్రం పట్టించుకోవడంలేదని కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ కార్మిక సంఘం ఉద్యమానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. కార్మికచట్టం ప్రకారం కూలీలకు కూలిరేట్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ అమలు చేయాలని, దుమ్ము దూళీలో పనిచేసే కార్మికులకు మాస్కులు అందజేయాలని, మహిళల కార్మికులకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు, మూత్రశాలలు, భోజనశాలలు, విశ్రాంతి గృహాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్మిక చట్ట ప్రకారం పనిదినాన్ని అమలు చేయడం లేదని 8 గంటల పనిదినాన్ని అమలు చేయాలని నాయకులు పత్తి మిల్లర్లకు డిమాండ్ చేశారు. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో మద్నూర్ మార్కెట్ పరిధిలో మహిళా కూలీలకు రూ.300, పురుషులకు రూ.600 కూలీ చెల్లిస్తుంటే.. పత్తి మిల్లర్లు మాత్రం మహిళా కూలీలకు రూ.220, పురుషులకు రూ.300 మాత్రమే చెల్లిస్తున్నట్లు కార్మిక నాయకులు తెలియజేశారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని తుక్కోజివాడి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఉత్నూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో జీవనజ్యోతి బీమా యోజన పథకం, సురక్ష భీమా యోజన పథకం, అటల్ పెన్షన్ యోజన పథకం అనేక రకాలైన లోన్స్ గురించి గ్రామ ప్రజలకు వై.రమేష్ కళాబృందం రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాతా బృందం వారు మాటల ద్వారా పాటల ద్వారా మ్యాజిక్ షో రూపంలో ప్రజలకు చక్కగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యులు అతిథులు, టీజీబీ మేనేజర్ అశోక్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ బిక్షపతి, సర్పంచ్ రాజమణి, ఎంపీటీసీ జయశ్రీ రమేష్‌రావు, ఉపసర్పంచ్ సంగరావు, కళాజాత బృందం, వీవోఏ రాజారాం, మున్సిపల్ సాయిలు, భూమయ్య, మధు (మెజీషియన్) తదితరులు పాల్గొన్నారు.



పట్టుదలతో చదివితే విజయం

- ఎంఈవో యూసఫ్

నవతెలంగాణ-సదాశివనగర్



మాట్లాడుతున్న ఎంఈవో యూసఫ్

పట్టుదలతో చదివితే విజయం సాధ్యమని ఎంఈవో యూసఫ్ అన్నారు. గురువారం మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ పద్మాజీవాడి పాఠశాలలో విద్యార్థులకు హెల్పింగ్ బ్రిడ్జి ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ఆధ్వర్యంలో మహతి జన్మదినం సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు విజయస్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ప్రణాళికతో చదువుతూ, ఏకాగ్రతతో కష్టపడితే విజయం సొంతమవుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించడమే కాకుండా పది జీపీఏ సాధించే విధంగా ఉపాధ్యాయుల సూచనలతో ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం హెల్పింగ్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు కృష్ణారావు, బాపూరావు, మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థి పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థులు చదువుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందులు ఎదురైతే తోడ్పాటునందిస్తామని తెలిపారు. పదవ తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ ప్రదానం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, హెల్పింగ్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు కృష్ణాకర్ రావు, కృష్ణారావు, కీర్తిమాలిని, నందు రావు, బాపురావు, గ్రామస్తులు రఫిక్, సుబ్బారావు, సుధాకర్ రావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన ఏవో రాజు



నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ ఉమ్మడి మండలంలోని నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండలంలోని కుర్లా గ్రామ శివారులో వరి నారును అలాగే మద్నూర్ మండలంలో గల పెద్దశక్కర్గ గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి రాజు క్షేత్రస్థాయిలో సాగువుతున్న శనగ పంట, అలాగే వరి నారుమడులను పరిశీలించారు. రైతులకు తగు సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో కుర్ల ఏఈఓ సమ్రిన్, పెద్దశక్కర్గ ఏఈఓ భాజన్న పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలి

- జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

పార్లమెంటులో ప్రతిపక్ష ఎంపీలను అకారణంగా సస్పెన్షన్ చేయడాన్ని నిరసిస్తూ ఇండియా కూటమి నిర్ణయం మేరకు, ఏఐసీసీ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని ఇండియా కూటమి పార్టీల, కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని, కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు మంత్రి పదవి ఇవ్వండి



- ఎన్ఎస్‌యూఐ నియోజవర్గ అధ్యక్షుడు సర్దార్ నాయక్

నవతెలంగాణ-గాంధారి

ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్‌కు మంత్రి పదవి ఇవ్వాలని ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు సర్దార్‌నాయక్ డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన మదన్మోహన్ అసెంబ్లీ సమావేశంలో తన పద్ధతిలో ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని ప్రస్తావిస్తూ ప్రతిపక్ష పార్టీ నాయకులకు ముచ్చెమటలు పట్టించాడనితెలిపారు.

స్పీకర్, ఉపముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-కోటగిరి

తెలంగాణ రాష్ట్ర దళిత ముద్దు బిడ్డ, రాష్ట్ర శాసన సభపతిగా గడ్డం ప్రసాద్ కుమార్‌ను, రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా భట్టి విక్రమార్కకు పదవి బాధ్యతలు అప్పగించడంతో వారి చిత్రపటాలకు గురువారం కోటగిరి మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి కోటగిరి మండల అధ్యక్షులు షాహిద్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొట్టం మనోహర్, మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్మ, కోటగిరి మండల మాల మహానాడు అధ్యక్షులు మీర్జాపూర్ సాయన్న, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బి.సాయిలు, దళిత నాయకులు జంగం సాయిలు, శుద్ధులం డాక్టర్ సాయిలు, పొతంగల్ భీమ్రావు, ఇందూరు సాయిలు, బస్వాపూర్ గజానంద్, కొత్తపల్లి దత్తాత్రి, అనిల్, హెచ్.బలరాం, ఇమ్మడి ముత్తయ్య కన్నం నడిపి సాయిలు, హెచ్.పోశెట్టి, టాక్లి చిన్న లాలయ్య, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న సర్పంచ్ వికార్‌పాషా

నవతెలంగాణ-రెంజల్

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని సాటాపూర్ సర్పంచ్ వికార్‌పాషా స్పష్టం చేశారు. గురువారం మండలంలోని సాటాపూర్ గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన వికాసి భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉంటే అర్హులైన వారందరికీ ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సంకల్ప యాత్రలో 17 అంశాలకు సంబంధించిన పథకాలు ఆయాశాఖల అధికారులు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపీఓ గౌస్‌ఉద్దీన్, బ్యాంకు మేనేజర్ లక్ష్మీనారాయణ శాస్త్రి, డాక్టర్ ప్రమోదిత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రమీల రాణి, వ్యవసాయాధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని తప్పకుండా అందించాలి

- ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి

నవతెలంగాణ-రెంజల్



అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సూపర్‌వైజర్ ప్రమీల రాణి

పౌష్టికాహారాన్ని తప్పకుండా అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి అన్నారు. గురువారం మండలంలోని సాటాపూర్, బోర్గం గ్రామాలలో అంగన్వాడీ సెంటర్లను ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆమెతోపాటు జడ్పిటిసి మేక విజయ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని చిన్నారులకు తప్పకుండా పంపిణీ చేయాలని వారన్నారు. గర్భిణీ బాలింత మహిళలకు తమ ఇంటి ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో సేంద్రియ ఎరువులతో కూడిన ఆకుకూరలు, కాయగూరలను పండించుకోవాలని ఆమె సూచించారు. ప్రతి నెలా చిన్నారుల బరువులను కలిసి తగిన ఆహారాన్ని అందించాలని ఆమె అంగన్వాడీ కార్యకర్తలకు ఆదేశించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ బాలింత మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

రైతుబంధు కోసం ఎదురుచూపులు

- ఇబ్బందులు పడుతున్న రైతులు

నవతెలంగాణ-మద్నూర్

గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం డబ్బులు రైతు ఖాతాల్లో జమ కావడం లేదు. డబ్బుల కోసం ఉమ్మడి మద్నూర్ మండలంలోని రైతులు పది రోజుల నుంచి ఎదురుచూస్తున్నారు.

మద్నూర్ ఉమ్మడి మండలంలోని మొత్తం 23,423 మంది రైతులు ఉన్నారు. అయితే కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు పాత ప్రభుత్వ లెక్కల ప్రకారం.. రైతు ఖాతాల్లో రైతుబంధు పథకం డబ్బులు వేస్తున్నట్టు ప్రకటించింది. ప్రభుత్వం ప్రకటించిన తర్వాత రైతుల ఖాతాలో రైతుబంధు పథకం డబ్బులు పడడం లేక ప్రతిరోజు ఫోన్‌లో డబ్బులు వచ్చాయా లేదా అనే దానిపై పరిశీలించుకుంటున్నప్పటికీ.. డబ్బులు మాత్రం జమ కావడం లేక ఆ పథకం డబ్బుల కోసం రైతులు ఎదురుచూస్తూనే ఉన్నారు.

బోర్గం గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

నవతెలంగాణ-రెంజల్



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ తెలియజేయాలన్న ఉద్దేశంతో వికాసి వార సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు సర్పంచ్ పార్దవాని పేర్కొన్నారు. గురువారం బోర్గం గ్రామంలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలోని బడుగు, బలహీన వర్గాల ఆర్థికంగా బలోపేతం కావడానికి ఈ పథకాలు ఎంతో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. 17 శాఖల అంశాలకు సంబంధించిన అధికారులు ఈ పథకాల గురించి వివరించనున్నట్టు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపీఓ గౌస్ ఉద్దీన్, ఉప సర్పంచ్ ఫిరోజ్ ఉద్దీన్, సింగిల్ విండో చైర్మన్ మొయినుద్దీన్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు సంతోష్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్, సిద్ధసాయిలు, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి, బ్యాంకు మేనేజర్ లక్ష్మీనారాయణ శాస్త్రి, గ్రామ కార్యదర్శి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

FORM No.2 SUMMONS FOR SETTLEMENTS OF ISSUES
(Order V Rules 3 & 5)
IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-JFCM (SPL. MOBILE), KAMAREDDY DIST. AT : KAMAREDDY
O.S. NO. 250 OF 2023
BETWEEN:
Sri Nagarajan Naveen Kumar ...Plaintiff
And
Mr.Srinivas Reddy & 9 Others ...Defendants

To,
1) Mr.Srinivas Reddy S/o.Not Known to plaintiff, A/a.42 yrs, Occ: Private Emp.R/o.Baswapur village, Bhiknoor,Kamareddy, T.S.
2)Mr.Sreedhar Reddy S/o.Not Known to plaintiff,A/a 42 yrs, Occ: PrivateEmp.R/o.Baswapur village, Bhiknoor, Kamareddy, T.S.
3)Mr.Venugopal S/o.Not Known to plaintiff , A/a 44 yrs, Occ: Business R/o.Baswapur village, Bhiknoor, Kamareddy, T.S
4)Mr.Srinivas S/o.Not Known to plaintiff, A/a 40 yrs, Occ:Business, R/o.Baswapur village, Bhiknoor, Kamareddy, T.S.
5)Mr.Peddi Paidi Sridhar Reddy, S/o.Ramakrishna Reddy,A/a 40 yrs,Occ:Business, R/o.Baswapur village, Bhiknoor, Kamareddy, T.S.
6)Mr.Baswapur Swamy, S/o.Not Known to plaintiff, A/a 38 yrs, Occ: Farmer,R/o.Baswapur village, Bhiknoor, Kamareddy, T.S.
...Defendant No.1,2,5,7,9,10

Whereas, the above named plaintiff has instituted a suit OS No.250/2023 against you along with defendants-3,4,6&8 for Perpetual Injunction. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the **10th day of January, 2024 at 10.30 O' clock** in the forenoon to answer the claim and further you are hereby directed to file within **(30) days** of Service of this Summon a written statement of your defence and to produce on the said day all documents in your possession of power upon which you base your defence.

TAKE notice that in default of your appearance and to file your written statement within **(30) days** the suit will be heard and determined in your absence.

(By order of the Court)
B.NARESH KUMAR
Advocate
4-54-414, Jagathgirigutta, Quthbullapur,Medchal-Malkajgiri dist-500037, Cell:9177780354

హెల్త్ కేర్ సమస్యలు పరిష్కరించాలి

• పిడిఎస్‌యూ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో హెల్త్ కేర్ సమస్యలు పరిష్కరించాలని యూనివర్సిటీ పిడిఎస్‌యూ నాయకులు మోహిత్, శివసాయి, రవీందర్ అన్నారు. గురువారం యూనివర్సిటీలో ఉన్న హెల్త్ కేర్ సెంటర్ ముందు యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీలో హెల్త్ కేర్ సెంటర్ నిత్యం తెరచి ఉండటం లేదని, స్టాఫ్ రావటం లేదని, అన్ని రకాల రోగాలకు మందులు లేవని అన్నారు. ఎమర్జెన్సీ వస్తే నిజామాబాద్ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని, యూనివర్సిటీ హెల్త్ కేర్‌లో రాత్రిలో మేల్ నర్స్‌ను ఉంచాలని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, యూనివర్సిటీ నాయకులు ఆకాష్, అక్షయ్, హన్మాండ్లు, గంగూలీ, నర్సింలు, యశ్వంత్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా మార గంగారెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్



మండలంలోని అంకాపూర్ గ్రామానికి చెందిన మార గంగారెడ్డి రాష్ట్ర మార్క్ ఫైడ్ చైర్మన్‌గా 2025 మార్చి 11 వరకు కొనసాగనున్నారు .ఈ విషయమై ప్రభుత్వం ప్రత్యేక జీవోను విడుదల చేసినట్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి పేర్కొన్నట్టు గురువారం ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని చైర్మన్ పదవులను రద్దు చేస్తూ ఇటీవల జీవోను విడుదల చేసిందని పేర్కొన్నారు. అన్ని చైర్మన్‌లతో పాటు మార్క్ ఫైడ్ చైర్మన్‌ని కూడా తొలగిస్తున్నట్లు జీవోలో ఉన్నట్టు, మళ్లీ నూతన జీవోలో ఆయన పదవీకాలం పూర్తయ్యేంతవరకు కొనసాగనున్నట్టు తెలిసింది. రైతుల సంక్షేమానికి నిర్విరామ కృషి చేస్తున్నట్టు రాష్ట్ర మార్క్ ఫైడ్ చైర్మన్ మార గంగారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

అందుబాటులో సరిపడా ఎరువులు

• జిల్లా సహకార అధికారి సింహాచలం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

యాసంగి పంటల సాగుకు సంబంధించి జిల్లాలోని రైతుల అవసరాలకు సరిపడా యూరియా, ఇతర కాంప్లెక్స్ ఎరువులు జిల్లా మార్కెఫెడ్ వద్ద అందుబాటులో ఉన్నాయని జిల్లా సహకార అధికారి సింహాచలం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా కల్పించారు. మార్కెఫెడ్‌కు ముందుగానే డబ్బులు చెల్లించి జిల్లాలోని అన్ని సహకార సంఘాలలో యూరియా, కాంప్లెక్స్ ఎరువుల నిలువలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లాలో గల అన్ని సహకార సంఘాల కార్యదర్శులను ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని డీసీఓ తెలిపారు. రైతులకు ఎరువులు అమ్మకం ద్వారా వచ్చిన డబ్బులను రోజు వారీ మార్కెఫెడ్ ఖాతాలో జమచేస్తూ, రైతులకు నిరంతరాయస్త్రగా ఎరువులు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్ని సహకార సంఘాల కార్యదర్శులను ఆదేశించామని తెలిపారు. ఏదైనా సహకార సంఘంలో ఎరువులను అందుబాటులో ఉంచలేదని, ఎరువుల కొరత ఉన్నదని తెలిస్తే ఆ సంఘ కార్యదర్శిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. రైతు సోదరులందరూ సహకార సంఘాలలో తమ అవసరాలకు సరిపడా యూరియా, ఇతర కాంప్లెక్స్ ఎరువులు డబ్బులు చెల్లించి తీసుకోవాలని డీసీఓ విజ్ఞప్తి చేశారు. రైతులకు నిర్ణీత ధర కంటే ఎక్కువకు ఎరువులు అమ్మినట్లు తెలిస్తే సంబంధిత సొసైటీ కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీఓ స్పష్టం చేశారు.

గండి మైసమ్మను దర్శించుకున్న బాజిరెడ్డి



మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బైరాపూర్ గ్రామంలో గల ఒక పెళ్లికి వెళ్లిన మాజీ ఎంఎల్‌ఏ బాజిరెడ్డి గోవర్ధన్ తిరుగు ప్రయాణంలో మంచిప్ప గ్రామంలోని గండి మైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. అలాగే మంచిప్ప సర్పంచ్ ఇందూరి సిద్ధార్థ అతిథి గృహంలో కాసేపు తేనేటి విందు ఏర్పాటు చేసి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి నరేష్, ఎంపీపీ కన్నిరామ్, బాడ్సి సొసైటీ చైర్మన్ నిమ్మల మోహన్ రెడ్డి సర్పంచులు సాయి రెడ్డి , ముత్యం రెడ్డి భరత్, శ్రవణ్, పరశురాం, ఉప సర్పంచ్ జగదీష్, నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

• ఇన్‌ఛార్జి ఎంపీడీవో బ్రహ్మనందం



ప్రచార రథానికి స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జి ఎంపిడిఓ బ్రహ్మనందం అన్నారు. గురువారం మండలంలోని కొలిప్యాక్, చింతలూరు గ్రామాల్లో వికసిత భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. యాత్ర వాహనానికి విద్యార్థులు ప్రజలు అధికారులు చప్పట్లతో స్వాగతం పలికారు. హెల్త్ డిపార్ట్మెంట్, అగ్రికల్చర్, ఉపాధి హామీ, ఐకెపి, తమ తమ శాఖల ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆత్మకూరి గంగు, చింతలూరు సర్పంచ్ సుకన్య, ఎంపీ ఓ యూసుఫ్ ఖాన్, ఏపిఎం రవీందర్ రెడ్డి, ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మెస్ బిల్లులపై విచారణ జరిపించాలి

• ఎస్ఎఫ్ఐ తెలంగాణ యూనివర్సిటీ కమిటీ
• విద్యార్థుల సౌకర్యార్థం సెల్ టవర్‌ను ఏర్పాటు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి


యూవర్సిటీ హాస్టల్ మెస్ బిల్లులపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని, హాస్టల్ విద్యార్థులపై మెస్ చార్జీల పేరిట అధిక భారాన్ని మోపుతున్నారని, సగటున ప్రతి నెల ఒక విద్యార్థిపై 2000 నుండి 2300 వరకు భారం పడుతుందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ఐ) తెలంగాణ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ మహేందర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ.. హాస్టల్ విద్యార్థులపై మెస్ చార్జీల పేరిట అధిక భారాన్ని మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెస్ చార్జీల భారాన్ని తగ్గించాలని, పౌష్టికాహారాన్ని అందించడం లేదని, యూనివర్సిటీ హాస్టల్లో సరిగ్గా వైఫై రావడం లేదని తెలిపారు. యూనివర్సిటీలో విద్యార్థుల సౌకర్యార్థం సెల్ టవర్ ని ఏర్పాటు చేయాలని విన్నవించారు. యూనివర్సిటీ అధికారులు హాస్టల్లను సందర్శించి సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు చిత్రు, యూనివర్సిటీ సహాయ కార్యదర్శి పవన్, నాయకులు విక్రమ్, లక్ష్మణ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

సూత్రాలతో గణితం సులభం

ఇష్టపడితే అనుకున్నది సాధించవచ్చని, గణితం కూడా సులభంగా నేర్చుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. లెక్కలు అంటే భయం అవసరం లేదని, ముఖ్యంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు ముందుగా గణితం అంటే సులభంగా అర్థమవుతాయని చెబుతూ చైతన్య పరచాలని వారు అంటున్నారు. ప్రాథమిక విద్యలోనే విద్యార్థులు గణిత శాస్త్రంలో ప్రావీణ్యతను సాధిస్తే భవిష్యత్తులో వారికి ఉజ్వల ఉపాధి అవకాశాలు లభిస్తాయి. నేడు గణిత దినోత్సవం శ్రీ రామానుజం జయంతి సందర్భంగా నవతెలంగాణ కథనం...

నవతెలంగాణ-ఆర్మూర్

• నేడు జాతీయ గణిత దినోత్సవం • సిసిఈ విధానంలో గణితం ఎంతో సులువు
• సుత్రాలు అర్థం చేసుకుంటే లెక్కలు తేలిక



శ్రీనివాస రామానుజన్ జన్మదినం...

1887 సంవత్సరం డిసెంబర్ 22న తమిళనాడులోని తంజావూర్ జిల్లాలో ఈరోడ్ గ్రామంలో శ్రీనివాస అయ్యంగార్ కోమల తమ్మళ్ లకు శ్రీనివాస రామానుజన్ జన్మించారు. 11 సంవత్సరాల వయసులోనే అడ్వాన్సుడ్ ట్రిగ్నామెట్రీ పుస్తకం చదివేశారు. ఆ పుస్తకం ప్రేరణతో వారి ఇంటి సారంగపాణి వీధిలోని అరుగులపై కూర్చొని గంటల తరబడి లెక్కలు చేసేవారు. 13 ఏళ్లకే పాఠశాలలో గణపతి సుబ్బయ్యరు అనే గణిత ఉపాధ్యాయునితో కలిసి లెక్కలు బోధించేవారు. తన 16ఏళ్ల వయసులో జార్జ్ షు బ్రిడ్జి కర్ రాసిన శ్రీనివాస్ సింగ్ ఆఫ్ ఎలిమెంటరీ అప్లియోడ్ మ్యాథమెటిక్స్ పుస్తకం చదివారు. ఈ పుస్తకం ఆయన జీవితానికి గొప్ప మలుపు దానిలోని జామెట్రీ బీజగణితం త్రికోణమితి, గణితం, అవకలనం వంటి అనేక విభాగాల్లో 500కు పైగా సిద్ధాంతాలు సమీకరణాలు రూపొందించారు. 1906 సంవత్సరంలో మిత్రుల సలహా మేరకు మద్రాస్‌లోని పంచయప్ప కాలేజీలో చేరేందుకు వెళ్లగా ఫీజు చెల్లించకుంటే సీటు లభించదని చెప్పారు. దీంతో అక్కడి అధ్యాపకుడు రామానుజన్‌ను కలిసి తాను రాసిన గణితం నోటు పుస్తకాలను చూపించారు. అవి పరిశీలించిన అధ్యాపకుడు ఆశ్చర్యపోయి వెంటనే కాలేజీలో అడ్మిషన్ ఇప్పించారు. 12 స్టెప్పుల లెక్కను కేవలం మూడు స్టెప్పుల్లోనే రామానుజన్ లెక్కలు చేసి చూపించి తోటి విద్యార్థులు అధ్యాపకులను ఆశ్చర్యంతో పాటు ఆనందింప చేసేవారు. రామానుజన్ కాలేజీలోని ప్రొఫెసర్ సింగర వేలు ముదీలియా ప్రోత్సహించారు. దీంతో ఆయన వందలకొద్దీ సూత్రాలను రాత్రింబవళ్లు రాసేవారు. అలాగే గణితంపై మూడు పుస్తకాలు రాశారు. మొదటి పుస్తకంలో వంద ముప్పై నాలుగు పేజీలు 16 అధ్యాయాలు, రెండవ పుస్తకంలో 552 పేజీలు 21 అధ్యాయాలు మూడవ పుస్తకంలో 32 పేజీలు ఉన్నాయి.

జీవించింది 33 సంవత్సరాలే..

గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జీవించింది కేవలం 33 సంవత్సరాలే. 3900లకుపైగా సిద్ధాంతాలు సూత్రాలను అందించారు. దేశానికి అందించిన మేధావికి నివాళులుగా భారత ప్రభుత్వం డిసెంబర్ 22ను జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది.

బాల్యం నుంచి శ్రద్ధ అవసరం...

గణిత శాస్త్రంలో ప్రావీణ్యత సాధించాలంటే విద్యార్థులు బాల్యం నుంచే దీనిపై శ్రద్ధ కనబరచాలి. ప్రాథమిక పరిక్రియలైన కూడిక, తీసివేత, గుణకారం, భాగాహారంతో పాటు 20 గుణింతాలు నేర్చుకోవాలి. 5 అంశాలపై దృష్టి పెట్టాలి. సమస్య సాధన, కారణాలు చెప్పడం, వ్యక్తపరచడం అనుసంధానం ప్రతినిధ్య పరచడం అనే అంశాలను సమగ్రంగా తెలుసుకుంటే సిసిఈ విధానంలో గణితం ఎంతో సులభంగా నేర్చుకోవడానికి వీలుంటుంది. గణితంలో కాపీ కొట్టే విధానం అసలు ఉండకూడదు. ప్రధాన సూత్రాన్ని తెలుసుకుంటే సులభంగా ఈ సమస్యనైనా పరిష్కరించడానికి వీలుంటుంది. నిత్య జీవనానికి గణితానికి మధ్య ఎంతో అనుబంధం ఉంది. లెక్కించటం ప్రారంభమైనప్పటి నుంచి మానవ నాగరికత మొదలైంది అలా లెక్కించడానికి అంకెలు అవసరమయ్యాయి. అంకెలు సంఖ్యలుగా మారి మానవ జీవితాన్ని తీవ్ర ప్రభావితం చేశాయి. అంకగణితం లేకుండా పోటీ పరీక్షలు లేనేలేవు. గణిత శాస్త్రాన్ని సులభంగా నేర్చుకోవాలంటే చతుర్విధ ప్రక్రియ ఎంతో ముఖ్యం.

ఈసారి రాష్ట్రస్థాయి గణిత సెమినార్‌కు ఇద్దరు ఉపాధ్యాయుల ఎంపిక..

జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా నేడు నిర్వహించే రాష్ట్రస్థాయి గణిత సెమినార్‌కు కమ్మర్‌పల్లి మండలంలోని కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధనోపాధ్యాయులు చౌడారపు రాంప్రసాద్, కోన సముద్రం పాఠశాల ఉపాధ్యాయులు సతీష్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్, మండల విద్యాధికారి ఆంధ్రయ్య, నోడల్ అధికారి గంగాధర్, గంట అశోక్ తదితరులు అభినందనలు తెలిపారు.

సూత్రాలను అర్థం చేసుకుంటే చాలు..



గణిత శాస్త్రంలోని సూత్రాలను అర్థం చేసుకుంటే ఎంత పెద్ద సమస్య అయినా దాన్ని సులభంగా పరిష్కరించడానికి వీలుంటుంది. పదవ తరగతి విద్యార్థులు గణిత శాస్త్రంలో వందకు వంద మార్కులు కూడా సాధించవచ్చు. ఎంతో సులువైన సబ్జెక్టుగా మారిపోతుంది.. కొందరు విద్యార్థులు మ్యాస్ అంటే భయపడతారు. మ్యాస్‌ను అర్థం చేసుకుంటే ఎంతో సులభంగా సమస్యను పరిష్కరించవచ్చు.

- ప్రవీణ్ పవర్, విద్య హై స్కూల్, కరస్పాండెంట్, ఆర్మూర్.

ముందుగా భయాన్ని పోగొట్టాలి..



విద్యార్థుల్లో గణితం అంటే ఉన్న భయాన్ని తొలగిస్తే వారు సగానికి పైగా నేర్చుకునే ఆస్కారం ఉంటుంది. వారిలో ఉత్తేజం కలిగేలా స్నేహపూర్వక వాతావరణంలో బోధించాలి. ముఖ్యంగా సందేహాలను అర్థమయ్యే పద్ధతుల్లో చెప్పాలి. అప్పుడే విద్యార్థులకు గణితం అంటే భయం పోతుంది.. ఇది ప్రతి ఒక ఉపాధ్యాయుడు పాటించాల్సిన అవసరం ఉంది..

- లక్కారం రాజేంద్రప్రసాద్,, నలంద హై స్కూల్ కరస్పాండెంట్, ఆర్మూర్.



గాయపడ్డ విద్యార్థులను ఆస్పత్రికి తరలిస్తున్న పోలీసులు

ఆటో, కారు ఢీ..

• విద్యార్థులకు స్వల్ప గాయాలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఆటోను కారు ఢీకొనడంతో మండలంలోని బాలనగర్‌కు చెందిన విద్యార్థులు గాయపడ్డారు. ఎస్ఐ తిరుపతి వివరాల ప్రకారం.. గురువారం సికింద్రాపూర్‌లోని స్కూలుకు వెళ్లడానికి 12మొంది విద్యార్థులు బాలనగర్ చౌరస్తా వద్ద మెంట్రాజ్‌పల్లికి చెందిన ఆటో ఎక్కారు. మార్గ మధ్యలో హెచ్‌పీ పెట్రోల్ బంకుకు కొద్ది దూరం చేరుకోగానే హైదరాబాద్ వైపు నుండి వస్తున్న కారు ఆటోను వెనుక వైపునుండి ఢీకొంది. ఈప్రమాదంలో ఆటోలో కూర్చున్న బాలికలకు స్వల్ప గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి ఎస్ఐ చేరుకొని వారిని నిజామాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్‌కు అంబులెన్స్‌లో తరలించారు. కార్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

రెజ్లింగ్‌లో క్రీడాకారుల ప్రతిభ

నవతెలంగాణ-ఆర్మూర్

61వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రెజ్లింగ్ (కుస్తీ) పోటీలు ఇటీవల హైదరాబాదులో నిర్వహించగా జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు ప్రతిభ కనబరిచినట్టు కోచ్ భూపతి రాజు గురువారం తెలిపారు. పట్టణానికి చెందిన డాకూరి భాను ప్రసాద్ 86 కిలోల విభాగంలో, 65 కిలోల విభాగంలో జిల్లా కేంద్రానికి చెందిన అబ్దుల్ రహమాన్ బంగారు పతకాలు సాధించినట్టు చెప్పారు. ఈనెల 25న ఢిల్లీలో నిర్వహించే జాతీయ కుస్తీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో పాల్గొంటారని ఆయన తెలిపారు.

వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

• జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించుటకు చర్యలు తీసుకోవాలని జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు అన్నారు. స్థాయి సంఘ సమావేశం సాంఘీక సంక్షేమం సమావేశం కమిటీ చైర్ పర్సన్ దాసరి ఇందిరాలక్ష్మినర్సయ్య అధ్యక్షతన, ఎక్స్ అఫీషియోగా జెడ్పి చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, సీఈఓ గోవింద్ పాల్గొన్నారు. గురువారం జెడ్పీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆర్థిక, ప్రణాళిక సమావేశంలో జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కోవిడ్ కేసులు నమోదు అవుతున్నందున వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వసతి గృహాల ఆవరణలో పరిశుభ్రతను పాటించాలని, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని, తాగు నీరు కలుషితం కాకుండా చూడాలని, శానిటైజర్లు అందుబాటులో ఉంచాలని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలని అన్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున దుప్పట్ల కొరత లేకుండా చూడాలని, దోమ తెరలను ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా విద్యార్థులకు ఇబ్బందులు కలిగించినా సంబంధిత అధికారులు బాధ్యులు అవుతారని సంక్షేమ శాఖ అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ఆర్థిక సంఘం, 15వ ఆర్థిక సంఘం ద్వారా 2020-21 నుండి 2023-24 వరకు మంజూరు ఐన పనులు త్వరగా పూర్తిచేయించాలని పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖ అధికారులకు ఆదేశించారు. రోడ్డు, భవనాల శాఖ పరిధిలో ఉన్న రోడ్లు అక్కడక్కడా గుంతలు ఏర్పడి వాహనదారులకు రాక పోకలకు ఇబ్బందులు ఎదురౌతున్నాయని తెలిపారు. ముఖ్యంగా నిజామాబాద్ ఆర్మూర్, రోడ్డులో అక్కడక్కడా గుంతలను పూడ్చే చర్యలు తీసుకోవాలని ఆర్అండ్‌బీ శాఖ అధికారులకు ఆదేశించారు. ఇరిగేషన్ శాఖ పరిధిలో మంజూరైన పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మాక్లూర్ మండలంలో రూపాయలు 11 కోట్లతో మంజూరైన ముల్లంగి - బొంకన్ పల్లి లిఫ్ట్ పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని, ఇప్పటికే చాలా ఆలస్యమైందని సంబంధిత కాంట్రాక్టర్‌ను పిలిపించి అగ్రిమెంట్ ప్రకారం పూర్తి చేయించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ, జెడ్పిటీసీ సభ్యులు మోస్రా భాస్కర్ రెడ్డి, ఆర్మూర్ మెట్టు సంతోష్, పంచాయతీ రాజ్ శాఖ ఎస్ఈ ప్రభాకర్, ఈఈలు బావన్న, శంకర్, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఈ రాజేంద్ర కుమార్, ఈఈ రాకేష్, రోడ్డు భవనాల శాఖ, ఇరిగేషన్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిందితునికి రెండు సంవత్సరాల కారాగార శిక్ష

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వన్స్‌మోర్ దాబా ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతికి కారణమైన వ్యాన్ డ్రైవర్ షేక్ వాహీద్‌కు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆర్మూర్ వేముల దీప్తి రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించినట్టు ముప్కాల్ ఎస్ఐ భాస్కరా చారి గురువారం తెలిపారు. 2017లో అర్ధరాత్రి సమయంలో బాల్కొండ నుండి ముప్కాల్ వైపు ద్విచక్ర వాహనంపై అబ్దుల్ రావుఫ్, షేక్ హర్బాజ్ వెళ్తున్నారు. ఎదురుగా ఆదిలాబాద్ నుండి ఆర్మూర్ వెళ్తుచున్న మ్యాక్స్ మహేంద్ర పికప్ వ్యాన్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ ఢీ కొంది. దీంతో బైక్ పై ఉన్న అబ్దుల్ రవుఫ్, షేక్ అర్బాజ్ అక్కడికక్కడే మృతి చెందారు. కేసు పూర్వపరాలు విన్న తరువాత డ్రైవర్ షేక్ వాహీద్‌కు రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లు సీహెచ్.విజయ్ కుమార్, సబ్- ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోలీస్, ఏ.నరసింహ స్వామీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలిస్, పీ.రాజేశ్వరి పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నిందితులకు శిక్షపడుటలో తమదైన వాదనలు వినిపించినారు. అదేవిధంగా నిందితునికి శిక్ష పడుటలో ముప్కాల్ కోర్టు కానిస్టేబుల్ ఆఫీసర్ గంగాధర్ సహాయపడినవారిలో ఉన్నారని ఎస్ఐ భాస్కరా చారి తెలిపారు.

బీసీల సంక్షేమం కోసం పోరాడుదాం

• బీసీల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

బీసీ ల సంక్షేమ కోసం ముందుండి పోరాడుదామని బీసీ నాయకులు అన్నారు. రాష్ట్ర సెక్రెటరీ సుజీత్ ఠాకూర్, రాష్ట్ర కన్వీనర్ పోతన్కర్ లక్ష్మీ నారాయణ, జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు, రాష్ట్ర ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి రేవంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్ కిషన్ అధ్వర్యంలో జిల్లా బీసీ సంక్షేమ కమిటీని ఎన్నుకున్నారు. గురువారం సుభాష్ నగర్ లోని ఓ ప్రైవేటు విద్యాసంస్థలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా మహిళా అధ్యక్షురాలుగా మడా స్వప్న, జిల్లా సెక్రటరీగా చింతకాయల రాజేష్, జిల్లా జాయింట్ సెక్రటరీ లుగా గోపరి లక్ష్మణ్, ఎం.శివకుమార్, పాక సురేష్, జిల్లా ఉపాధ్యక్షులుగా జి.నరేందర్, పట్టణ అధ్యక్షులుగా ధాత్రిక రతన్, ఆర్గనైజర్ సెక్రెటరీగా టి.కృష్ణ ప్రసాద్, పట్టణ సెక్రెటరీగా కుర్లం శివ, పట్టణ జనరల్ సెక్రెటరీ గా పిట్టల కృష్ణ, స్టూడెంట్ యూనియన్ సెక్రటరీగా చైతన్య కృష్ణకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో బీసీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు శ్యాం సుందర్, లక్ష్మణ్ రావ్, వినోద్, సాయగౌడ్, అమంద్ ప్రవీణ్ పాల్గొన్నారు.

బిజెపి నిరసన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఉపరాష్ట్రపతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి అలా చేయవద్దని కోరుతూ బీజేపీ నాయకులు గురువారం ఇందల్‌వాయి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఇందల్ వాయి మండల బిజెపి అధ్యక్షులు నాయుడు రాజన్న ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ వెంటనే భారత ఉపరాష్ట్రపతి కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, లోకాని గోపి, తదితరులు పాల్గొన్నారు.

టీయూలో ఇంటర్ కళాశాలల అథ్లెటిక్స్ సెలక్షన్స్ ప్రారంభం

నవతెలంగాణ-డిచ్‌పల్లి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న బాలకిషన్

తెలంగాణ యూనివర్సిటీలో ఇంటర్ కళాశాల అథ్లెటిక్స్ సెలక్షన్స్-2023-24 ను వర్సిటీ క్రీడా మైదానంలో క్రీడా విభాగ డైరెక్టర్ డాక్టర్ బాలకిషన్ గురువారం ప్రారంభించారు. సెలక్షన్స్ కొరకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల నుండి వివిధ కళాశాలల్లోని (డిగ్రీ, పీజీ) క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సెలక్షన్లో మంచి క్రీడా నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ఎంపికచేసి సౌత్ ఇంటర్ యూనివర్సిటీ అథ్లెటిక్స్ పోటీలకు తెలంగాణ వర్సిటీ తరపున పాల్గొంటారని తెలిపారు. ఈ సౌత్ జోన్ ఇంటర్ వర్సిటీ అట్లాంటిక్ (మెన్) టోర్నమెంట్ ఈనెల 29 నుండి 2024 జనవరి 1, వరకు తమిళనాడు ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ చెన్నైలో జరుగుతుందని స్పోర్ట్స్ డైరెక్టర్ తెలిపారు. ఈ సెలక్షన్స్‌లో తొమ్మిది కళాశాలల క్రీడాకారులు దాదాపు వంద మందికి పైగా పాల్గొన్నారని తెలిపారు. ఈ సెలక్షన్లలో వర్సిటీ క్రీడా విభాగం సహాయ ఆచార్యులు (కాంట్రాక్ట్) డాక్టర్ బి.ఆర్ నేత. వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్స్, అనిల్ కుమార్, రామ్ కిషన్, సౌమ్య, మరియు క్రీడా విభానికి చెందిన జూనియర్ అసిస్టెంట్ నరేష్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.